## సిఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు


సిఎంకప్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

**కోహెడ, మే 28, ప్రభాతవార్త :** కోహెడ మండలం మోడల్ స్కూల్‌లో ఇంటర్ ఎంపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న ప్రణయ్‌గౌడ్, శివ యాదవులు రాష్ట్ర స్థాయి సిఎం కప్ రెస్లింగ్ పోటీలకు ఎంపికయ్యారు. మండలపరిధిలోని గుండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారులు ఆదివారంనుంచి ప్రారంభమయ్యే రాష్ట్రస్థాయి సిఎం కప్ రెజ్లింగ్ పోటీలలో పాల్గొంటారని మోడల్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యా యులు భరత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయి సిఎం కప్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కోట నరేందర్‌రెడ్డి అభినందించారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## నీట మునిగి యువకుడి మృతి

**కంగ్టి, మే 28, ప్రభాతవార్త:** గొర్రెలను మేపుకుంటూ అటుగా ఉన్న నదిలో నీరు తాగేందుకు వెళ్లి ప్రమాదావశాస్తు నీట మునిగి ఓ బాలుడు మృతి చెందిన సంఘటన నిజామాబాద్ జిల్లా బీర్కూర్ ప్రాంతంలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం... మండలంలోని నాగూర్(బి) గ్రామానికి చెందిన హుల్గొండ (15) తోటి వారితో కలిసి నిజామాబాద్ జిల్లాలో గొర్రెలు మేపేందుకు వెళ్లాడు. రోజు మాదిరిగా ఆదివారం తోటి వారితో కలిసి గొర్రెలు మేపుతుండగా దాహం వేయడంతో అటుగా ఉన్న బీర్కూర్ నదిలో నీరు తాగేందుకు వెళ్లి ప్రమాదావశాస్తు నదిలో మునిగి మృత్యువాడ పడ్డాడు. విషయాన్ని గమనించిన తోటి వారు కాపాడే యత్నం చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. నిజామాబాద్ జిల్లా పోలీసులు కేసు నమోదు చేసి శవానికి బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆదివారం నాగూర్(బి) గ్రామంలో యువకుడు హుల్గొండకు కన్నీటి వీడ్కోలు పలికారు.


బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సుధీర్‌కుమార్

## 30 నుంచి మహాజన్ సంపర్క్ అభియాన్

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సుధీర్‌కుమార్**

**జహీరాబాద్ (మొగుడంపల్లి), మే 28, ప్రభాతవార్త:** కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం 9 సంవత్సరాల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 30వతేదీ నుంచి జూన్ 30 వరకు నెల రోజుల పాటు మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మొగుడంపల్లిలో మండల పార్టీ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి పి సుధీర్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపలో అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రతి కార్యకర్తపై ఉందని గుర్తు చేశారు. ప్రజాకంఠకంగా మారిని బిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన అవసరం తెలంగాణ ప్రజలపై ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వెంకట్, ఉపాధ్యక్షులు సురేష్, శ్రీకాంత్, రవి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజిరెడ్డి, ఓబిసి మోర్చా అధ్యక్షులు ప్రభు, సిద్దరెడ్డి, రాజ్‌కుమార్, రమేష్, శ్రీనివాస్, నాందేవ్, సుభాష్, ప్రకాశ్, బస్వరాజ్, పాండు, రాములు, శక్తి కేంద్ర ఇంచార్జిలు, బూత్ కమిటి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం రాక

**జహీరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ఈ నెల 30వ తేదీన టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం జహీరాబాద్ పట్టణానికి రానున్నట్లు నియోజకవర్గ కన్వీనర్ ఆశప్ప మొగుడంపల్లి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని పస్తాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన తెలంగాణ జన సభ కార్యాలయాన్ని కోదండరాం ప్రారంభించనున్నట్లు ఆశప్ప వివరించారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లోని టీజెఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆశప్ప వినతి చేశారు.

## రోడ్డు మరమ్మతులకు రూ.1,50,000 మంజూరు


ఆర్డర్ కాపీ అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త

**శివ్వంపేట, మే 28 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం రెడ్యా గిరిజన గిరిజన తండా గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న చంది గ్రామం నుండి రూప్‌సింగ్ తండా వరకు మట్టి రోడ్డు (గ్రావెల్స్) వర్షాకాలంలో చెడిపోతుందున్న విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట మండల జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త తన నిధుల నుండి 1 లక్షా 50 వేల రూపాయలు మంజూరు చేయించి దానికి సంబంధించిన ఆర్డర్ కాపీని రెడ్యా తండా సర్పంచి రంగీలా ఆంజనేయులుగౌడ్‌కు అందజేయడం జరిగింది. మండల అభివృద్ధి కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని మహేష్‌గుప్త అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు భాస్కర్ నాయక్, సీతారాం తండా రాజేందర్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు పోచాగౌడ్, నాయకులు శ్రీను నాయక్, వార్డు సభ్యులు బాబులాల్, ప్రకాష్, కిషన్, రవి, దేవన్, దుద్య, శ్రీకాంత్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## 31న బ్రాహ్మణ సంక్షేమ భవనం ప్రారంభం

**పెద్దశంకరంపేట, మే 28 ప్రభాతవార్త:** ఈ నెల 31న రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపన్‌పల్లిలో రూ.13 కోట్లతో నిర్మించిన బ్రాహ్మణ సంక్షేమ భవనాన్ని సిఎం కేసీఆర్ ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమానికి బ్రాహ్మణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయా లని ధూప దీప నైవేద్య, అర్చకసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖరశర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంక్షేమ భవనం ప్రారంభానికి అన్ని జిల్లాల నుండి అర్చకులు, బ్రాహ్మణులు తరలిరావాలని కోరారు.

## బదిలీలు పదోన్నతులు సకాలంలో చేపట్టాలి

**-ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు సదానందం**

**జహీరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు సకాలంలో చేపడితేకాని విద్యా ప్రమాణాలు మెరుగుపడే అవకాశాలు ఉండవని, అందుకు ప్రభుత్వం వెంటనే బదిలీలు, పదోన్నతులు కల్పించాలని ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు సదానందం డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్టీయు జిల్లా అధ్యక్షులు సయ్యద్ సాబేర్ అలీలో కలిసి జహీరాబాద్ డివిజన్‌కు వచ్చిన సందర్భంగా సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సదానందం మాట్లాడుతూ 8 సంవత్సరాలుగా ప్రభుత్వం బదిలీలు, పదోన్నతుల చేపట్టపోవడం విస్మయాన్ని కల్గిస్తోందని, విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించడమే అవుతుందని విచారం వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ముందే బదిలీలు, పదోన్నతులు కల్పించాల్సి ఉంటుందని, ఫలితంగా విద్యా ప్రమాణాలు మెరుగుపడే అవకాశాలు ఉంటాయన్నారు. విద్యపై ప్రభుత్వం చిన్నచూపు ప్రదర్శించడం సరికాదని హితువు పలికారు. విద్యా సంవత్సరం ఆరంభం నాటికి విద్యార్థులు డ్రెస్సులు, పాఠ్యపుస్తకాలు అందించాలని వివరించారు. పాఠశాలల పరిశుభ్రతకు స్కావెంజలు నియమించాలని డిమాండ్ చేశారు. 317 స్పౌజ్ టీచర్ల సమస్యను తొలగించి వారికి న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వం బకాయిపడ్డ 3 డిఏల తోపాటు ఆర్థిక పరమైన బిల్లులను క్లీయర్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు హఫీజన, జహీరాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి షకీల్ అహ్మద్, అలీ నాజర్, జిల్లా కార్యదర్శి రమణ కుమార్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, జీవన్ రాథోడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సదానందం

# మనిషి మనుగడకు నడక ఎంతో ముఖ్యం

**సీపీ శ్వేత**


మాట్లాడుతున్న సీపీ శ్వేత

**నంగునూర్, మే 28, ప్రభాతవార్త :** మనిషి మనుగడకు నడక ఎంతో ముఖ్యమని సీపీ శ్వేత అన్నారు. మండల పరిధిలోని రాజగోపాల్‌పేట పోలీసుల అధ్వర్యంలో ఆదివారం కమ్యూనిటీ పోలీసులో భాగంగా ఫ్రెండ్లీ 5కె రన్ నిర్వహించారు. 5కె రన్‌ను సీపీ శ్వేత, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్ ప్రారంభించారు. అనంతరం సీపీ శ్వేత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాకింగ్, రన్నింగ్, యోగ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. వాకింగ్ చేయడం వల్ల బిపి, షుగర్, థైరాయిడ్ కంట్రోల్ ఉంటాయన్నారు. ప్రపంచంలో పుట్టిన ప్రతి జీవి నడుచుకుంటూ లేదా పాక్కుంటూ వెళ్తాయని మనిషి మాత్రమే కూర్చున్న చోటునుంచి కదలకుండా ఉంటాడని ఆ పద్ధతికి స్వస్తి చెప్పాలన్నారు. ప్రతి ఆదివారం జిల్లాలోని ఏదో ఒక పోలీసు స్టేషన్‌లో ఆరోగ్యం కోసం 5కె రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆరోగ్య సిద్దిపేట కోసం అందరం పాటు పడుదామన్నారు. 5కె రన్‌లో యువతి, యువకులు, గ్రామస్తులు ఉత్సహంగా పాల్గొనాలన్నారు.

5కె రన్‌లో పురుషుల విభాగంలో మొదటి బహుమతి చల్లా అరుణ్‌రెడ్డి, ద్వితీయ సోలిపురం రంజిత్, తృతీయ బహుమతి కుమ్మరి ప్రభంజన్‌లను గెలుచుకున్నారు. మహిళ విభాగంలో ప్రథమ సన, ద్వితీయ ప్రత్యూష, తృతీయ అఖిల గెలుచుకున్నారు. విజేతలకు సీపీ శ్వేత బహుమతులు ప్రదానం చేశారు. కాగా నంగునూర్ సర్పంచ్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు లక్ష రూపాయాల చెక్కును సీపీకి అందజేశారు. కార్యక్రమంలో సీఐలు రవికుమార్, జానకీరామ్‌రెడ్డి, భానుప్రకాష్, ఎస్ఐలు రాజుగౌడ్, కిరణ్‌రెడ్డి, శివానందం, ప్రజాప్రతినిధులు, నాయకులు జాప శ్రీకాంత్‌రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, వెంకట్‌రెడ్డి, రాగుల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**టిఎన్‌జివో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరమేశ్వర్, విక్రమ్‌రెడ్డి**


మాట్లాడుతున్న పరమేశ్వర్

**జగదేవాపూర్, మే 28, ప్రభాతవార్త :** తెలంగాణ నాన్ గెజిటెడ్ అఫీసర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సమావేశం అదివారం మండల పరిధిలోని కొండపోచమ్మ అలయం వద్ద జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరసింహులు, టిఎన్జీవోల జిల్లాశాఖ అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కొమాండ్ల విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవడంలో జిల్లా టీఎన్జీవోల సంఘం ముందుంటుందన్నారు. కొండ పోచమ్మ దయతో ప్రతి ఒక్కరూ సుఖ:సంతోషాలతో ఉండాలన్నారు. జిల్లా ఏర్పడిన తరా ్వత ఉద్యోగులందరూ కష్టపడి పని చేస్తూ జిల్లాను అదర్శంగా నిలుపుతున్నారని తెలిపారు. సంఘంలో సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఉద్యోగులకు ఏ సమస్య వచ్చిన పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్‌లో సంఘాన్ని పటిష్టం చేయడానికి కృషి చేద్దామన్నారు. టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులుగా రెండో సారి ఎన్నికైన మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మారం జగదీశ్వర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం బకాయి ఉన్న మూడు డిఎలను విడుదల చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ హెల్త్ కార్డులు మంజూరు చేస్తూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు చేయాలని పలు తీర్మాణాలు చేశారు. కారుణ్య నియామకలను వెంటనే చేపట్టాలని, సిద్దిపేటలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ నూతన కలెక్టరేట్ వద్ద ఇండ్ల స్థలాలు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బిల్లులు త్వరగా చెల్లించాలని పలు తీర్మాణాలు చేశారు. విఅర్ఎను, జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరణ చేసినందుకు సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నూతన వేతన సవరణ కమిటీని వేసి ఉద్యోగులందరికీ ఐఅర్ ఇవ్వాలని తీర్మాణించారు. కార్యక్రమంలో జిల్లాశాఖ నాయకులు నిమ్మ సురేందర్‌రెడ్డి, అశ్వక్ అహ్మద్, జిల్లా కార్యవర్గ సభ్యులు, తాలూకాధ్యక్షులు, కార్యదర్శులు, ఫోరం అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడప..గడపకు తీసుకెళ్లాలి

**మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు**



మాట్లాడుతున్న రాజనర్సు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడప..గడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలపై ఉందని మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు అన్నారు. రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అదేశాల మేరకు ఆదివారం పట్టణ మున్సిపల్ పరిధిలోని 23,24, 25 వార్డులలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగాల వార్డు అధ్యక్షులను ఎన్నుకున్నారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులు విద్యార్థి దశ నుంచే రాజకీయాలలో తమదైన ముద్ర వేశారని.. చదువుకుంటూ ప్రజాసేవలో నిమగ్నమై నేడు ఈస్థాయికి చేరుకున్నారని తెలిపారు. పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందన్నారు. విదా ్యర్థులు చదువుతోపాటు ప్రజాసేవ కార్యక్రమాలలో పాల్గొలన్నారు. మంత్రి హరీష్‌రావు నాయకత్వంలో సిద్దిపేట పట్టణం ఎంతో అభివృద్ధి చెంది ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కాగా బిఆర్ఎస్ విద్యార్థి విభాగం 23వ వార్డు అధ్యక్షుడిగా రాజబోయిన నవీన్, 24వ వార్డు అధ్యక్షుడిగా పల్లె బాలుగౌడ్, 25వ వార్డు అధ్యక్షుడిగా వీరబత్తిని యశ్వంత్‌ను నియమించారు. ఆయా కార్యక్రమాల్లో కౌన్సిలర్లు గుండ్ల యోగీ, ఎడ్ల అరవింద్‌రెడ్డి, సాయన్నగారి సుందర్, రామచంద్రరావు, మిద్దె రవి, మహిపాల్‌గౌడ్, కడవెర్గు సాయి కుమార్, ఇరుగంటి రమేష్, కరాగారం రాములు యాదవ్, కర్రోల సతీష్, బింగి విజయ్, అశోక్, మహేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయాలంటూ రైతుల ధర్నా

**ఎక్కడికక్కడే నిలిచిపోయిన వాహనాలు.. ఇబ్బందులు పడిన ప్రయాణీకులు.. మద్దతు పలికిన టిపిసిసి నేతలు**

**నర్సాపూర్, మే 28, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ మెదక్ జాతీయ రహదారిలోని రెడ్డిపల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ధర్నాకు టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అశోక్‌గౌడ్, మంతూర్ మాజీ ఉపసర్పంచ్ యాదాగౌడ్ తదితరులు రైతులతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు.

ధర్నా రెండు గంటలపాటు కొనసాగగా రెండు కిలో మీటర్ల మేర వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో ప్రయాణీకులు అనేక ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎస్ఐ 2 శ్రీనివాస్ సిబ్బందితో వచ్చి సముదాయించినా రైతులు వినకుండా భీష్మించుకు కూర్చున్నారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయలులుగౌడ్ మాట్లాడుతూ నెలల తరబడి కల్లాల వద్దే ధాన్యం ఉన్నా రైతును పట్టించుకునే నాధుడే లేదన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద మూడు కిలోలు తరుగు తీస్తుండగా మరల రైస్ మిల్లు వద్ద తరుగు తీయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరెట్‌ను, ఆర్డీఓ కార్యాలయాలను రైతులతో కలిసి ముట్టడిస్తామని ఆంజనేయులు గౌడ్ హెచ్చరించారు.

కాగా తహసీల్దార్ ఆంజ నేయులు జిల్లా అదనపు కలెక్టర్‌తో సెల్‌ఫోన్‌లో మాట్లాడి కొనుగోలు కేంద్రాలకు లారీలను తరలించి, ధాన్యం కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. అంతేగాక సమీపంలోనున్న శ్రీమహలక్ష్మి రైస్‌మిల్లర్ యజ మానితో మాట్లాడి కొనుగోలు చేయాలని కోరడంతో ధర్నా ముగిసింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేషం, ఎంపిటిసీ రుస్తుంపేట అశోక్, నాయకులు వెంకటేశ్, మంతూర్ మాజీ ఉప సర్పంచ్ యాదాగౌడ్, మన్నె గణేశ్, నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రమోహన్, దశరథగౌడ్, కట్ట రాములు, అందనగర్ దశరథగౌడ్, సోమని నర్సాగౌడ్, రాములు, నాగరాజుగౌడ్, అంబర్‌పేట మల్లేషంగౌడ్, బోందిలి వెంకటయ్య రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.








ఆలయం చుట్టు బోనాలను ఊరేగింపు చేస్తున్న భక్తులు

## భక్తులతో కిటకిటలాడిన తునికి శ్రీ నల్లపోచమ్మ ఆలయం

**కౌడిపల్లి, మే 28, ప్రభాతవార్త:** రా ష్ట్రంలోని మెదక్ జిల్లాలో రెండవ అతి పెద్ద జాతరగా పేరు గాంచిన తునికి శ్రీనల్లపోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. విద్యార్థులకు వేసవి సెలవులు వచ్చినందున అమ్మవారి ఆలయాన్నికి ఉదయం నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. ఆలయ ఈఓ మోహన్ రెడ్డి, ఆలయ చైర్మెన్ తాళ్ల గోపాల్‌రెడ్డి, ప్రధాన ఆర్చకులు శ్రీనల్లపోచమ్మ అమ్మవారికి పంచామృతాభిషేకం చేసి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, కుంకుమార్చన చేసిన తర్వాత భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించగా భక్తులు ఒడి బియ్యం పోసి, ప్రత్యేక పూజలు నిర వ్వహించి, తమ మొక్కులను తీర్చుకోవడానికి పెద్ద సంఖ్యలో హాజరైనారు. భక్తులు శివసత్తుల విన్యాసాల నడుమ భక్తులు బోనాలను డప్పు చప్పులతో ఆలయం చుట్టు ఊరేగించి, భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మ వారికి బోనం నైవేద్యం సమర్పించి, జంతు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఓ బి. మోహన్ రెడ్డి తన సిబ్బంది సహకారంతో గర్భ గుడిలోకి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే ఆలయం వద్ద విచ్చేసిన భక్తులకు ఏలాంటి ఆసౌర్యాలు కల్గకుండ ఈఓ తన సిబ్బందితో మౌళిక వసతులు కల్పించారు. వేసవి కాలం వేడిమి తీవ్రంగా ఉండటంతో భక్తులకు ఆలయం ప్రాంగణంలో చల్లటి వెదురు చాపలతో పందిళ్లు వేయించగా పెద్ద ఎత్తున భక్తులు చల్లటి నీడ కింద ఉండటంతో పాటు వేడి తాపం తట్టుకొవడానికి భక్తులకు త్రాగునీటి సౌకర్యాలను అక్కడక్కడ ఏర్పాటు చేయడం వలన నీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఆలయం జూనియర్ అసిస్టెంట్ వేంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు బండి సాయాగౌడు, భక్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటా : ఎమ్మెల్యే

**మెదక్ అర్బన్, మే28 ప్రభాతవార్త:** హైదరాబాద్ జాతీయ రహదారిపై కొల్చారం గ్రామశివారులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య నలుగురికి చేరింది. సంఘటన స్థలంలో నాగరాజుగౌడ్‌తో పాటు 9 నెలల చిన్నారి మృతిచెందింది. కాగా భార్యభర్తలు దుర్గాగౌడ్, లావణ్య ఇరువురు ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. వీరి మృతి పట్ల మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. భార్యభర్తలు చికిత్స పొందిన మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి చికిత్స మొత్తం ఖర్చులను చూసుకుంటానని ఎమ్మెల్యే తెలియజేయడంతో మృతుల కుటుంబ సభ్యులకు మృతదేహాలను అప్పజెప్పారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆదివారం మృతుల స్వగ్రామమైన పాపన్నపేట మండలపరిధిలోని ఎల్లాపూర్ గ్రామానికి వెళ్లి నివాళులర్పించారు. టేక్మాల్ దుర్గాగౌడ్ కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అంత్యక్రియల నిమిత్తం రూ.20 వేలు అందజేశారు. దుర్గాగౌడ్ తల్లి ఇద్దరు కొడుకులను కోల్పోయి దీనస్థితిలో ఉన్న తల్లిని ఎమ్మెల్యే ఓదార్చి కన్నీళ్లు పెట్టుకున్నారు. దుర్గాగౌడ్ టీఆర్ఎస్వీ నాయకునిగా పార్టీకి ఎంతో సేవ చేశారని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోవడం చాలా బాధాకరమన్నారు.

## నేటి నుంచి కోటమ్మ తల్లి జాతర ఉత్సవాలు


ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

**పెద్దశంకరంపేట, మే 28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బూర్గుపల్లిలో వెలసిన శ్రీ కోటమ్మ ఆలయ జాతర ఉత్సవాలు సోమవారం నుండి శుక్రవారం వరకు ఐదు రోజులపాటు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం సర్పంచి గుల్గరి సరితామల్లేశంతోపాటు ఆలయ కమిటీ సభ్యులు ఆర్‌కె. రాజు, విజయ్‌కుమార్ తదితరులు నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవల సందర్భంగా మొదటి రోజు సోమవారం ఊరకందూరు, మంగళవారం అమ్మవారికి బోనాలు, బండ్ల ఊరేగింపు, బుధవారం శ్రీ లక్ష్మమ్మ వద్ద పూజ, గురువారం కోటమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, శుక్రవారం పాసి బండ్ల ఊరేగింపుతో జాతర ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయతం చేయాలని సర్పంచి కోరారు.

## మంత్రముగ్ధులను చేసిన కళా ప్రదర్శనలు

**కొండపాక, మే 28, ప్రభాతవార్త :** సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణలో భాగంగా పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన సాధన సూరులు కళాప్రదర్శనతో దుద్దెడ ప్రజలను అకట్టుకున్నారు. ఆదివారం శంభూదేవాలయ ఆవరణలో వారు కళా ప్రదర్శనను నిర్వహించి కనికట్టు విద్యను ప్రదర్శించి చూపరులను అలరించారు. కరీంనగర్ జిల్లా వీనవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన గంజి సింహాద్రి బృందం పలు రకాల ప్రదర్శనలు చేసి ప్రజలను మంత్రముగ్ధులను చేశారు. కొన్నేళ్ల నుండి వంశపారంపర్యంగా వస్తున్న కుల వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నూతనంగా ఏన్నికైన సంఘం అధ్యక్షుడు బొజ్జ మహదేవ్, తాజా మాజీ అధ్యక్షుడు వడ్లకొండ శ్రీనివాస్, బింగా భాస్కర్, చిలగాని శ్రీనివాస్, వడ్లకొండ శ్రీహరి పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం మండల కన్వీనర్‌గా సమత నియామకం

**బెజ్జంకి, మే 28, ప్రభాతవార్త :** తెలంగాణ మాజీ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం మండల కన్వీనర్‌గా మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన రేవోజు సమతను నియమించినట్లు అదివారం రాష్ట్ర మాజీ సర్పంచ్‌ల సంఘం వ్యవస్థాపకులు బొడ్డు దేవయ్య తెలిపారు. నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌ల సంఘం మండల కన్వీనర్‌గా నాపై నమ్మకంతో నియమించిన రాష్ట్ర అధ్యక్షుడికి కృతజ్ఞ తలు తెలిపారు. మాజీ సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## ఎన్టీఆర్‌కు భారత రత్న అవార్డు ప్రకటించాలి : గౌరి శంకర్ యాదవ్




రెజిమెంటల్ బజార్‌లో మాజీ సిఎం ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న టిడిపి నేతలు గౌరి శంకర్ యాదవ్, టీ.ఎన్.నరహరి తదితరులు

కంటోన్మెంట్,మే 28 ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో దివంగత ముఖ్య మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌తోనే రాజకీయ చైతన్యం వచ్చిందని, ఆ మహానుబావుడు చేసిన సేవలను గుర్తించి భారత రత్న అవార్డు ప్రకటించాలని మల్కాజిగిరి పార్లమెంట్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.గౌరి శంకర్ యాదవ్, కేంద్ర సెన్‌సార్ మాజీ బోర్డు సభ్యుడు టీ.ఎన్.నర హరిలు తెలిపారు. ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకొని ఆదివారం కంటోన్మెంట్ మోండా డివిజన్‌లోని రెజిమెంటల్ బజార్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆనంద్, షేక్‌బాబు, నాందేవ్,అశోక్ యాదవ్, శ్రీధర్, మహేందర్ యాదవ్, దత్తూబాయ్, శంకర్, లక్ష్మణ్, గణేష్ పాల్గొన్నారు.

## గాంధీనగర్‌లో ప్రధానీ మోదీ 'మన్ కీ బాత్'

చిక్కడపల్లి, మే 28 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ పరిధి లోని వివేకానందనగర్, గౌతమి స్కూల్ వద్ద డివిజన్ బిజెవైఎం నేత సంపత్‌యాదవ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి 101వ 'మన్ కీ బాత్' కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా బిజెవైఎం పూర్వ నగర అధ్యక్షుడు ఎ.వినయకుమార్ హాజరయ్యారు. స్థానికుల పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన ప్రసంగాన్ని ఆసాంతం విన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం నేతలు ఆనంద్‌రావు, మనోహార్, శ్రీకాంత్, రఘు, స్థానికులు పెంటయ్య, రాజయ్య, భారతి, సుగుణ పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు



ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

ధర్నాచౌక్, మే 28, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు శతజయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లోని జిల్లా కార్యాలయంలో పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు ముఖ్య అతిథిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్‌కు భారత రత్న పురస్కారం అందచేయాలకు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆరోపించారు. ప్రతి మండలంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుచేసే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ ఉత్సవాలలో టీడీపీ సికింద్రాబార్ పార్లమెంట్ సభ్యులు పి.సాయిబాబా, నాయకులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, సి.హెచ్.విజయశ్రీ, జి.యాదగిరిరావు, ఆర్.భాస్కర్, ప్రమీల, ఝాన్సీ, పరశురాం, ఓ.వెంకటేష్, శ్రీనివాస్‌నాయుడు, నల్లా అనిల్, ఎన్.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వీరసావర్కర్ విగ్రహానికి నివాళ్లు



వీర్ సావర్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పిస్తున్న భజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

బేగంబజార్,మే 28 ప్రభాతవార్త: తెలంగాణ భజరంగ్ సేనా ఆద్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు వీరసావర్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు.ఈ కార్యక్రమంలో భజరంగ్‌సేనా సలహాదారులు ప్రవీణ్‌దూబే,ఉపాధ్యక్షులు నంద కిషోర్‌అగర్వాల్, శ్రీనివాస్‌గుప్త,మనోజ్ మొగులాది, వికాస్‌సింగ్,ప్రవీన్‌యాదవ్,ఎస్.కె.శర్మ,టి.సురేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.కాగా ది కేరళ స్టోరీ సినిమాను తిలకించేందుకు విద్యార్థినులకు ఉచితంగా టిక్కెట్లను అందచేశారు.

## 39 వారాలుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు



అఫ్జల్‌గంజ్,మే 28 ప్రభాతవార్త: మాసబ్ ట్యాంకు పోచమ్మబస్తీ ప్రజలు డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి 39వ ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు ఆర్పించారు.ఈసందర్భంగా టిఎన్‌జిఓ విద్యాశాఖ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్ మాట్లాడుతూ గత 39 వారాలుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్నట్లు తెలిపారు.రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులు,భాద్యతలు నేటి యువత,యువకులు తెలుసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో బస్తీవాసులు రవీందర్, వెంకటేష్,జి,మహేష్‌గౌడ్,పి.శ్రీనివాస్, నవనీత్,మల్లేష్,బబ్లు, ప్రవీణ్,శ్రీహరిగౌడ్,ప్రతాప్‌గౌడ్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్‌కు ఘన నివాళి

చాంద్రాయణగుట్ట, మే 28 ప్రభాతవార్త : తెలుగుజాతి ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని చాంద్రాయణగుట్ట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి నాగు నాగేష్ కొనియాడారు. ఎన్‌టిఆర్ శత జయంతిని పురష్కరించుకొని ఆదివారం పార్టీ జెండాను ఆవిష్కరించారు.

## రక్తచలన సంగీతం' పుస్తకావిష్కరణ



ప్రసంగిస్తున్న గాయనీ విమలక్క

చిక్కడపల్లి, మే 28 ప్రభాతవార్త: పీడీఎస్‌యు నాయకుడు, విప్లవ రచయిత రిక్కల సహదేవ్‌రెడ్డి(రిసారె) 35వ వర్థంతి సందర్భంగా ఆయన రచనలు, ఆయనపై వెలు వడ్డ స్పందనలతో కూడిన 'రక్తచలన సంగీతం' పుస్తకా విష్కరణ ద్వితీయ ముద్రణ కార్యక్రమం ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలోని తెలంగాణ ప్రజాసాంస్కృతిక కేంద్రంలో అరుణోదయ విమలక్క అధ్యక్షతన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్ బైరాగి, మల్లూర్,పీడీఎస్‌యు(విజృంభన) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆల్లూరి విజయ్ నిర్వహణలో జరిగింది. ఈ పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం రాజేశ్వరి, లక్ష్మీ, రాము మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సంతోష్, ఎనిశెట్టి శంకర్, అన్నవరం దేవేందర్, కట్టా భగవంత్‌రెడ్డి, గురువారెడ్డి, ప్రొఫెసర్ వినయ బాబు, అల్లూరి విజయ్, రాజు, మల్సూర్, పి.కిషన్, బైరాగి, స్త్రీవిముక్తి నాయకురాలు పద్మ, కె.అంజయ్య, పి.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాకారులు పాడిన పాటలు అందరిని అలరించాయి.

## తెలుగు ప్రజల హృదయాలలో ఎన్‌టిఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారు

సైఫాబాద్, మే 28 ప్రభాతవార్త: విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు శతజయంతి కార్యక్రమం ఆదివారం నాడిక్కడ లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా జరిగింది. తొలుత రామారావు చిత్రపటానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామారావు చలన చిత్రరంగంలో మకుటం లేని మహారాజుని అనేక రకాలైన పాత్రలలో నటించి తెలుగు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. రాజకీయాలలో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎనలేని సేవలు అందించారని ప్రజల కోసం ఎంతో కృషి చేశారని, ఆయన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శారద, అజయ్, పార్వతి, రాము, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : గజ్జెల నాగేశ్

కంటోన్మెంట్, మే 28 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిస్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ తెలిపారు. 5వ వార్డు కాకగూడలోని జడల మైసమ్మ దేవాలయానికి వచ్చే భక్తులు, చుట్టుప్రక్కల వారి సౌకర్యార్థం గజ్జెల నాగేశ్ సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్న మరుగుదొడ్ల నిర్మాణం పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు,చుట్టుప్రక్కల వారి సౌకర్యార్థం వచ్చే బోనాల జాతరను దృష్టిలో ఉంచుకొని తన సొంత నిధులతో మరుగు దొడ్లు నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, బిఆర్ఎస్ నేతలు పెద్దాల నరి స్ంహ్మా, రావుల సతీష్, శ్రీనివాస్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

## సింహవాహిణి మహంకాళి ఆలయం నూతన కమిటీ ఎన్నిక



చాంద్రాయణగుట్ట, మే 28 ప్రభాతవార్త : రానున్న ఆషాడమాస బోనాల జాతర ఉత్సవాలను పురష్కరించుకొని లాల్‌దర్వాజ శ్రీ సింహవాహిణి మహంకాళి ఆలయం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం అమ్మవారి ఆలయంలో ఫోర్‌మెన్ కమిటీ సభ్యులు, సలహాదారులు కాశీనాథ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో 2023 ఆషాడమాస బోనాల ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా సి.రాజేందర్ యాదవ్, కన్వీనర్‌గా అరవింద్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బి.మారుతీ యాదవ్, కోశాధికారిగా పోసాని సదానంద్ ముదిరాజ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా ఎన్నుకున్న రాజేందర్‌ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అందరి సహకారంతో ఈ సారి 2023 ఆషాడమాస బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. త్వరలోనే పూర్తిస్థాయి కమిటీ ప్రకటించి బోనాల ఏర్పాట్లను వెల్లడిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శివ కుమార్ యాదవ్, సురేందర్ ముదిరాజ్, బద్రీనాథ్ గౌడ్, షిరారాజ్ కుమార్ పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు

చిక్కడపల్లి, మే 28 ప్రభాతవార్త: చిక్కడపల్లిలోని వివిధ ప్రాంతాలలో ఆదివారం కూడా టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగేశ్ మూదిరాజ్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలకు సంబంధించిన ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ పోటీలలో ఎవరైనా పాల్గొనవచ్చుని, విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు ఉంటాయన్నారు. నియోజకవర్గం స్థాయిలో ప్రధమ స్థానంలో వచ్చే మహిళకు ఎలక్ట్రిక్ స్కూటర్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి వై.శ్రీనివాస్, బాగ్‌లింగంపల్లి డివిజన్ పార్టీ అధ్యక్షుడు రాజు, ఓబీసీ కన్వీనర్ వరద రాజు, సీనియర్ నేత లక్ష్మణ్, ఓబీసీ కోఆర్డినేటర్ ఆనంద్‌మూదిరాజ్, ఓబీసీ నేత నాగసాయి, గ్రేటర్ యూత్ కాంగ్రెస్ నేత వల్లబ్‌రెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ శివ, ఉదయ్, పర్వతాలు, ఓబీసీ కోఆర్డినేటర్ రాములు, సీనియర్ కాంగ్రెస్ నేత హనుమంత్, ఓబీసీ వైస్‌చైర్మన్ చక్రం పాటు ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం

### బిజెపిని భూస్తాపితం చేస్తాం: గజ్జల కాంతం హెచ్చరిక



ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న కార్యకర్తలు

సైఫాబాద్, మే 28 ప్రభాతవార్త: ఢిల్లీలో నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనానికి రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ పేరు నామకరణం చేయకపోవడాన్ని, పార్లమెంట్ భవనాన్ని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముచే ప్రారంభోత్సవం చేయించకపోవడాన్ని నిరసిస్తూ అనేక మంది ప్రధాని నరే ంద్రమోదీ దిష్టిబొమ్మను దగ్గం చేశారు. తొలుత తెలంగాణ ప్రజా సంఘాల జెఏసి ఆధ్వర్యంలో ఆదివారం అనేక మంది నాయకులు, కార్యకర్తలు ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా సంఘాల జెఏసి ఛైర్మన్ గజ్జల కాంతం మాట్లాడుతూ నరేంద్రమోదీ 9 ఏళ్ళ క్రితం ప్రధాన మంత్రిగా కాగానే అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే తాను ప్రధాన మంత్రిగా అయ్యానని గొప్పలు చెప్పిన మోదీ నేడు మరిచిపోయారని ఆరోపించారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు నామకరణం చేయాలని దేశంలోని కోట్లాది మంది ప్రజలు ముక్తకంఠంతో కోరుతుంటే ఆవేమి మోదీ లేక్కచేయలేదని విమర్శించారు. ఆదివాసీ గిరిజన ముద్దు బిడ్డ అయిన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముచే రాజ్యాంగం ప్రకారం పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించవలసి ఉండగా మోదీ ఇవేమి పట్టించుకోకుండా బ్రిటిష్ పాలకుల తోత్తు అయిన ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు వినాయక్ దామోదర్ సావర్కర్ జయంతి సందర్బంగా పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించడం సిగ్గు చేటని ఆయన నిశితంగా విమర్శించారు. రాజ్యాంగాన్ని నరేంద్రమోదీ అమలు చేయకుండా అంబేద్కర్‌ను అవమానపరుస్తున్నారని ఆరోపించారు. బిజెపి విధానాలను దేశ ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో బిజెపిని భూస్తాపితం చేస్తారని ఆయన హెచ్చరిచారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రైవేటు ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు గంధం రాములు, మున్నూరు కాపు మహిళా సంఘం అధ్యక్షురాలు మంజులా వాణి, తెలంగాణ వడ్డెర కార్మిక సంఘాల సమాఖ్య అధ్యక్షుడు దేరంగుల రామకృష్ణ, మోహన్‌నాయక్, ఓదేలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్‌లో ఎమ్మెల్యే వివేక్ ప్రగతి యాత్ర



శంకుస్థాపన కార్యక్రమంలో స్థానికులతో ఎమ్మెల్యే కెపి వివేకానంద్

నిజాంపేట్,మే28 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 5వ డివిజన్ ప్రగతినగర్‌లో ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రగతి యాత్ర చేపట్టి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రగతినగర్‌లో రూ.40లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు, రూ.37లక్షలతో అభివృద్ధి చేసిన పార్కు, రూ.27లక్షలతో మజీద్ పార్కు, రూ.65లక్షలతో బతుకమ్మ ఘాట్ జంక్షన్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.1.28కోట్లతో పూర్తి చేసిన సీసీ రోడ్డు, రూ.65లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రైనేజీని ప్రారంభించారు. అదే విధంగా ప్రగతినగర్‌లో వీర్ భగత్ సేవక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్‌లో ఫైనల్ మ్యాచ్‌ను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే గెలుపొందిన జ ట్టుకు ట్రోఫీని అందజేశారు.

**మరో కార్యక్రమంలో..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతినగర్ కమాన్ వద్ద విశ్వ విఖ్యాత నటుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వ విఖ్యాత నటుడిగా, పరిపాలనా దక్షుడిగా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. తెలుగు ప్రజలకు చేసిన సేవలు ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కమిషనర్ రామకృష్ణారావు,కార్పొరేటర్లు చల్లా ఇంద్రజిత్‌రెడ్డి,చిట్ల దివాకర్,ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, నాయకులు కొలన్ గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, స్థానికులు పాల్గొన్నారు.

# పోషించిన పాత్రలన్నింటికి ఎన్టీరామారావు వన్నెతెచ్చారు

### ప్రఖ్యాత గాయని పి.సుశీల



ప్రఖ్యాత గాయని పి.సుశీలను సత్కరిస్తున్న శ్రీనివాస్, శ్రీరామ్, సుబ్రహ్మణ్యం

రవీంద్రభారతి, మే 28 ప్రభాతవార్త : తెలుగు చలనచిత్రసీమలో ఎన్టీరామారావు ఏపాత్ర పోషించినా ఆ పాత్రలో ఇమిడిపోయి వన్నెతెచ్చిని మహోన్నత నటుడన్న ప్రఖ్యాత సినీనేపథ్య గాయని, ప్రతిష్ఠాత్మక రఘుపతి వెంకయ్యనాయుడు అవార్డు గ్రహీత పి.సుశీల ఆయనతో తనకున్న సానిహిత్యాన్ని తెలుపుతూ రామారావు స్మరించుకొంటూ ఉద్వేగానికి లోనయ్యారు. ఎన్.టి.రామారావు నటించిన సినిమాల్లో తాను పాడిన అద్భుతమైన పాటలను సుమధురరంగా ఆలపించి ప్రేక్షకులను తన్మయుల్ని చేశారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, శకపురుషుడు పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు శతజయంతిని పురస్కరించుకొని అమెరికాలోని ప్రవాస భారతీయ ప్రముఖులు శ్రీనివాస్ చిమట, శ్రీరామ్ సుంకరల సౌజన్యంతో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రముఖ సాంస్కృతిక సంస్థ బృందావనం ఆధ్వర్యంలో ప్రఖ్యాత సినీనేపథ్య గాయని, గానకోకిల పి.సుశీలకు ఆత్మీయ సత్కారం వైభవోపేతం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన అమెరికాలోని ప్రవాస భారతీయులు శ్రీనివాస్ చిమట, శ్రీరామ్ సుంకర, నిర్వాహక సంస్థ బృందావనం అధిపతి వై.సుబ్రహ్మణ్యం, వర్ధమాన గాయనీగాయకులతో కలిసి గానకోకిల పి.సుశీలకు ఘనంగా ఆత్మీయ సత్కారం గావించారు. సభకుముందు సభానంతరం కృషి ఉంటే మనుషులు ఋుషులవుతారు శీర్షికన ప్రఖ్యాత గాయకులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, పి.సుశీల, ఎస్.జానకి తదితరులు ఆలపించిన ఆణిముత్యాల్లాంటి ఎన్టీఆర్ చలనచిత్ర గీతాలతో స్వరాభిషేకం పేరిట వర్ధమాన గాయకులచే సినీసంగీత విభావరి హాజరైన అశేష ప్రేక్షకులను ఎంతగానో రంజింపజేసి సంగీతలోకంలో విహరింపజేసింది.

### సిఎం కెసిఆర్‌కు అభినందనలు తెలిపిన బ్రామ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌శర్మ

కంటోన్మెంట్,మే 28 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర బ్రామ్మణులకు ఈ నెల 31న గోపన్నపల్లిలో ముఖ్య మంత్రి కేసిఆర్ చేతుల మీదుగా బ్రామ్మణ భవనం నిర్మించేందుకు తీసుకున్న నిర్ణయం పట్ల తెలంగాణ బ్రామ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సన్నీదానం మహేశ్ శర్మ,ఉపాధ్యక్షులు ఎం.మధుసూదన్ శర్మ,ప్రధాన కార్యదర్శి ఎస్.సంతోష్ శర్మ, కార్యదర్శులు శ్రీహరి శర్మ, శ్యామ్, సురేశ్‌క్రిష్ణ శర్మలు ముఖ్య మంత్రి కేసిఆర్‌ను కలిసి అభినందనలు తెలిపినట్లు రాష్ట్ర అధ్యక్షులు మహేశ్ శర్మ తెలిపారు.

## నేరాలు తగ్గించడంలో సీసీ కెమెరాలు ముఖ్యపాత్ర : ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి, కార్పోరేటర్లు గీతా ప్రవీణ్, రజిత పరమేశ్వర్‌రెడ్డి, ఏసీపీ నరేష్ రెడ్డి

నాచారం, మే 28 ప్రభాతవార్త: నేరాలు తగ్గించడంలో సీసీకెమెరాలు ప్రముఖ పాత్రవహిస్తాయని ఉప్పల్ ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిటీ వ్యవస్థలో భాగంగా ఉప్పల్ ఆదర్శనగర్ అపురూపా వెల్ఫేర్ అసోసియేషన్ అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన సీసీకెమెరాల ప్రారంబోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి హాజరై మల్కాజిగిరి ఏసీపీ నరేష్ రెడ్డి, కార్పోరేటర్లు రజితపరమేశ్వర్‌రెడ్డి, బన్నాల గీత ప్రవీణ్‌లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేరరహిత సమాజం కోసం అపార్టుమెంట్ల వాసులు ముందుకు వచ్చి సీసీకెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సుచించారు. ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ శాంతి బద్రతలను పరిరక్షించడంలో సీసీకెమెరాల పాత్ర ఎంతో ఉందన్నారు. అసోషియేషన్ వారు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావడం మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, గోపాల కృష్ణ, శాకమూర్తి, హారీష్ స్వరూప్, గోపాల కృష్ణ, శ్రీనిల్, అనిల్, ప్రసన్నతో పాటు బీఆర్ఎస్ నాయకులు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, లేతాకుల రఘుపతి రెడ్డి, కృష్ణమాచారి, శ్రీనివాస్ రెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డితో పాటు స్థానికులు పాల్గొన్నారు.

**చిల్కానగర్‌లో మంచినీటి పైపులైన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**

సితారామకాలనీలో రూ.5.20 లక్షల వ్యయంలో ఏర్పాటు చేసిన మంచినీటి పైపులైన్ పనులను ఎమ్మెల్యేభేతి సుభాష్ రెడ్డి స్థానిక కార్పోరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి ప్రారంభించారు.

# తెలుగు జాతి కీర్తిని అవనికి చాటిన మహానేత ఎన్టీఆర్ : మంత్రి తలసాని

### దాన వీర శూర కర్ణ సినిమాను 500 సార్లు చూశాను

### ఎన్టీఆర్ ఆశయ సాధనకు మనమంతా నడుం బిగించాలి



మణికొండలోని చిత్రపురి కాలనీలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నార్సింగి, మే 28 ప్రభాతవార్త : తెలుగు జాతి కీర్తిని అవని అంతటికి చాటిన మహా నేత విశ్వవిఖ్యాత నట సార్వభౌమ ఎన్టీఆర్ అని రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ఎన్టీర్ శతజయంతి వేడుకలను పురస్కరించుకొని చిత్రపురి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు వల్లభనేని అనిల్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన "ఎన్టీఆర్ విగ్రహాన్ని" మంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తలసాని మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగ పురుషుడు, భూమి ఉన్నంత కాలం ఆయన నామ స్మరణం కొనసాగుతూనే ఉంటుందన్నారు. సినిమా రంగంలో అయినా, రాజకీయ రంగంలో అయినా మకుటం లేని మహర్షి ఎన్టీఆర్ అని కొనియాడారు. ప్రతినాయక పాత్రలలో సైతం హీరోయిజం చూపించిన విలక్షణ నటులు అని తెలిపారు. దాన వీర శూర కర్ణ సినిమాను 500.సార్లు చూశానని మంత్రి స్పష్టం చేశారు. పౌరాణికం, జానపద సినిమాలలో ఎన్టీఆర్‌ను మించిన నటుడు లేదని, మళ్లీ రాదని పేర్కొన్నారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడి పాత్రలలో ఒదిగిపోయి ఆ దేవదేవుళ్లు ఇలాగే ఉండేవారేమోనని కళ్లకు కట్టినట్లు చూపించారన్నారు. అణగారిన వర్గాలకు రాజ్యాధికారం ఇవ్వాలన్న కసితో 1982.లో టిడిపిని స్థాపించి కేవలం 9.నెలల కాలంలోనే అధికారంలోకి తెచ్చారన్నారు. దేశమంతా ఇందిరాగాంధీ గాలి నడుస్తుంటే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎన్టీఆర్ గాలి వీచిందన్నారు. ఆనాడు యువతను పెద్ద ఎత్తున రాజకీయంలోకి ఆహ్వానించి పదవులిచ్చి, ఆశీర్వదించడం వల్లనే ఈనాడు నాలాంటి నాయకులు రాజకీయంలో ఉంటున్నారన్నారు. నేడు రెండు తెలుగు రాష్ట్రాలలో 80.శాతం మంది నాయకులు ఎన్టీఆర్ బిక్షతోనే రాజకీయంలో రాణిస్తున్నారన్నారు. నేటి సమాజం అంతా ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం సీనియర్ నటులు మురళీమోహన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ శక పురుషుడని తెలిపారు. అంతటి మహా నటుడితో కలిసి నటించే అవకాశం లభించడం నా అదృష్టమన్నారు. చిత్రపురి కాలనీ ఏర్పాటుకు సహకరించిన ఆందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ తనయుడు మోహనకృష్ణ, మురళీ మోహన్, పరుచూరి గోపాలకృష్ణ, నాగేశ్వర్‌రావ్, బ్రహ్మానందరావ్, కళ్యాణ్, రామకృష్ణ దంపతులు, బసిరెడ్డి, దామోదర ప్రసాద్, అనుపమారెడ్డి, హైమాంజలి అనిల్ దంపతులకు ఎన్టీఆర్ జ్ఞాపికలు బహూకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మణికొండ మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, పలువురు సినీరంగ పెద్దలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు అండగా కెసిఆర్ ప్రభుత్వం: ఎడ్ల సుధాకర్‌రెడ్డి



అహ్మద్‌నగర్‌లో దిల్సే మూలాకత్ కార్యక్రమంలో పాల్గొన్న ఎడ్ల సుధాకర్‌రెడ్డి, చిత్రంలో గరిగంటి రమేష్ తదితరులు

హైదరాబాద్, మే 28 ప్రభాతవార్త : అంబర్‌పేట డివిజన్ పరిధిలోని అహ్మద్‌నగర్‌లో మైనార్టీల దిల్సే మూలాకత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అంబర్‌పేట నియోజకవర్గం బిఆర్ఎస్ మాజీ ఇన్‌చార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్యంగా మైనార్టీలకు కెసిఆర్ అండగా ఉంటున్నారని, వచ్చే ఎన్నికల్లో తిరిగి కెసిఆర్ ప్రభుత్వాన్ని మూడోసారి అధికారంలోకి తీసుకురావడంతో మైనార్టీలు ముందుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, నాగేష్‌గౌడ్, మైల జనార్ధన్, జెడి రాహుల్, దిలీప్‌కుమార్, ఎండి బాబా గౌస్ పాషా, ఎండి ఖైయూమ్ తదితరులు పాల్గొన్నారు.

# సినీరంగంలో రారాజు విరాజిల్లిన వ్యక్తి ఎన్టీఆర్ : పలుస బాల్‌రాజ్‌గౌడ్

చిక్కడపల్లి, మే 28 ప్రభాతవార్త: సినీరంగంలో రారాజుగా విరాజిల్లుతూ రాజకీయాల్లో తనకంటు ఓ ముద్ర వేసుకున్న వ్యక్తి ఎన్టీఆర్ అని టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్ అన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు 100వ జయంతి సందర్భంగా ఆదివారం చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వీధిలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం పేదలకు ఆహారపొట్లాలను పంపిణీ చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రమోహన్‌గౌడ్, శివకృష్ణ, ఉదయ్ గుప్త, సుబ్బయ్య, పుల్లయ్య, గోపాల్, అన్నపూర్ణ, వీణాదేవి తదితరులు పాల్గొన్నారు. పేదవాడి ఆకలి తీర్చడానికి కృషి చేసిన మహానాయుడు అని అన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. అంతకుముందు చిక్కడపల్లి శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటురాజకీయ రంగంలో,అటు చలనచిత్ర రంగంలో తనకంటు ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.

తెలంగాణ రా ష్ట్రం ప్రస్తుతం జరిగిన అభివృద్ధి అంతా ఆనాడు ఎన్టీఆర్, తర్వాత ఉభయ తెలుగు రాష్ట్రాలకు సిఎంగా వ్యవహరించిన చంద్రబాబునాయుడు కృషి వల్లేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. దొరల పాలన నుంచి విముక్తి తెచ్చారన్నారు.



మహిళలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

## పరిశుభ్రతపై మహిళలకు అవగాహన

**మనూర్, మే 28, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి పథకం కార్యాలయంలో ఆదివారం మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. మహిళలు పరిశుభ్రతను పాటిస్తే కుటుంబ సభ్యులు పరిశుభ్రతను పాటించే అవకాశాలు ఉంటాయని, పరిశుభ్రతతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐకెపి ఏపి యం వంశీకృష్ణ, ఎంఎస్‌టిబి అధ్యక్షులు మీనా, కార్యదర్శి సిద్దమ్మ, సీసీలు సంగన్న, రాములు, నాగమణి, అకౌంటెంట్ సంజీవ్ పాల్గొన్నారు.

## పిఎంఆర్ యువసేనలో చేరిన మైనార్టీ యువకులు



పిఎంఆర్ యువసేనలో చేరిన మైనార్టీలను ఆహ్వానిస్తున్న చైర్మన్ రాజు

**సదాశివపేట, మే 28, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన మైనార్టీ యువకులు పెద్ద సంఖ్యలో (3వందల మంది) పిఎంఆర్ యువసేన ఆదివారం చేరారు. పిఎంఆర్ యువసేనలో చేరిన మైనార్టీ యువకులను పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు పులిమామిడి రాజు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు నియోజకవర్గ వ్యాప్తంగా కులమత వర్ణ విభేదాలు లేకుండా సబ్బండ వర్గాల వారికి అందచేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులపై పిఎంఆర్ యువసేనలో చేరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సదాశివపేట పట్టణ పిఎంఆర్ యువసేన అధ్యక్షులు సికిందర్‌బాయి, వాహెబ్ పటేల్ మజర్, అజీమ్, ముజ్జు, ఆఫీజ్, ముజామిల్, సోహైల్ శైబాజ్, అక్రమ్, అఫ్రోజ్, సుమాస్, చోటు, అడ్డు, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయ వార్షికోత్సవం

**సదాశివపేట, మే 28, ప్రభాతవార్త:** సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలంలోని మారేపల్లిగ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీ లక్ష్మి నారాయణ స్వామి ఆలయ 6 వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వార్షిక ఉత్సవాలకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వార్షిక ఉత్సవాల్లో భోగంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. వార్షిక ఉత్సవాలకు హాజరైన పులిమామిడి రాజును ఆలయ కమిటి బాధ్యులు స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, పిఎంఆర్ యువసేన బాధ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి హానికరం పొగాకు

### జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సూపర్‌వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి

**నారాయణఖేడ్, మే 28 ప్రభాతవార్త:** పొగాకు వాడకం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని ఆరోగ్యానికి హానికరమని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సూపర్‌వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్‌చౌరస్తా వద్ద జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా పొగాకు తాగేవారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటిని వాడటం వల్ల మనుషుల్లో హైపర్ టెన్షన్, నోటి క్యాన్సర్, శ్వాసకోశ, గుండె సంబందిత వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం సెక్షన్ 4 ప్రకారం నేరమని అందుకు రూ.200జరిమానా కూడా విధించడం జరుగుతుందన్నారు. రెండు సంవత్సరాల జైలుశిక్ష విధించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని వివిధ పాఠశాల విద్యార్థులకు కూడా అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. పొగాకు తాగడానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని అప్పుడే వారి ఆరోగ్యం బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాక్స్ సొసైటీ కాలనీలో 1కె రన్



ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి, తదితరులు

**రామచంద్రాపురం, మే 28, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని మాక్స్ సొసైటీ కాలనీలో ఆదివారం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో మేరీ లైఫ్ మేరీ షహర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహం నుంచి ఎల్‌ఐజి బస్‌స్టాప్ వరకు 1 కె రన్‌ను ప్రారంభించారు. రీసైకిల్ రెడ్యూస్ రీయూజ్ (ఆర్ఆర్ఆర్), ప్లాస్టిక్ నివారణ, పర్యావరణాన్ని కాపాడుకోవడం, సేవ్ వాటర్, సేవ్ ఎనర్జీలపై నినాదాలు చేశారు. జూన్ 5న పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని డివిజన్‌లో ప్లాస్టిక్‌ని అరికట్టాలని, పర్యావరణాన్ని కాపాడాలని కాలనీవాసులతో జీహెచ్ఎంసి అధికారులు, సిబ్బందితో కలిసి కార్పొరేటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ హిత జీవన శైలిపై ప్రతి ఒక్కరూ అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ వెంకటేష్, అనిల్, సుమన్, సర్కిల్‌నాయకులు రాణియాదవ్, అయిలేష్‌యాదవ్, మహిళా సంఘాల నాయకురాలు శ్రీలత, మమత, మ్యాక్ సొసైటీ యూత్ నాయకులు విజయ్, రాజు, సలీం, అరవింద్, సాయి, నర్సింహా, డివిజన్ యూత్ బాధ్యులు బస్వరాజ్, జైపాల్, మహేష్, కొండల్, రాజేష్, నరేష్ పాల్గొన్నారు.

## బోరు బావి పనులు ప్రారంభం



బోరు బావి పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, మే 28,ప్రభాతవార్త:** మండల పరిధి మిర్జాపల్లి తండా, కామారం తండా గ్రామాలలో ఎంపీటీసీ నిధులతో బోరు బావి పనులను ఆ గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు సక్కుబాయి ఆదివారం ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచిలు బుచ్చమ్మ,లక్ష్మీ, నాయకులు విఠల్ నాయక్, మోహన్ నాయక్, మంగ్యా, పరశురాం నాయక్ తదితరులున్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ. 11 వేలు విరాళం

**నర్సాపూర్ రూరల్, మే 28, ప్రభాతవార్త:** రెడ్డిపల్లి గ్రామంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శ్రీశివభక్త మార్కండేయ స్వామి ఆలయ నిర్మాణానికి బాలాజినగర్‌కు చెందిన కోమటి సాతే పద్మకృష్ణ 11 వేల 111 రూపాయిల విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దాత కోమటి సాతే పద్మ కృష్ణను ఆలయ కమిటీ సభ్యులు శాలూవాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి రైతు కమిటీ అధ్యక్షులు సోమని భూమాగౌడ్, ఏర్ల శేఖర్, ఆలయ కమిటీ పెంటేశ్ లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 31న బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**న్యాల్‌కల్, మే 28, ప్రభాతవార్త:** ఈ నెల 31వ తేదీన నిర్వహించే బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. ఆదివారం మండలపరిధిలోని గంగ్వార్–బీదర్ రోడ్డు లోని సన్‌రైస్ ఫంక్షన్‌హాల్‌లో 19గ్రామాల బిఆర్ఎస్ శ్రేణులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు పార్టీ శ్రేణులకు పలు సూచనలు చేశారు. 31న సన్‌రైస్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10గంటలకు నిర్వహించే రెండవ విడత ఆత్మీయ సమ్మేళనంకు పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు హాజరయ్యేలా చొరవ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్నూర్ రవీందర్, కార్యదర్శి మాతంశెట్టి రాజ్‌కుమార్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రవికుమార్, ప్రధాన కార్యదర్శి పీటర్‌రాజు, నాయకులు పాండురంగ రావు పాటిల్, పాండురంగారెడ్డి, ఎంఆర్ ప్రవీణ్ కుమార్, అప్పారావు పాటిల్, కొత్తపల్లి శ్రీకాంత్ రెడ్డి, వీరారెడ్డి, రాజేందర్‌రెడ్డి, యల్లారెడ్డి, తుక్కా రెడ్డి, నర్సప్ప, చంద్రన్న, రవి, వినోద్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి బక్కారెడ్డి, ఇమ్రాన్, శంకర్, వెంకట్ రెడ్డి, నిరంజన్‌రెడ్డి, దేవదాస్ పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి విచ్చేసిన సునీతాలక్ష్మారెడ్డి

**కొల్చారం, మే 28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అప్పాజిపల్లి గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల నర్సింలు నూతనంగా నిర్మించుకున్న ఇంటి గృహ ప్రవేశానికి ఆదివారం రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా హాజరై నూతన నిర్మించిన గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆమె వెంట చలం యాదగిరి, చిట్యాల యాదయ్య, ధన్‌రాజ్, సంతు, గోపాల్, పిచ్చకుంట్ల నర్సింలు దంపతులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు : కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 28, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం 29న జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఓ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లు చేస్తు న్నందున సోమవారం ఉదయం కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణిని రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ అమోయ్‌కుమార్ కోరారు.

## మహానాడులో కల్వకుర్తి తమ్ముళ్ళు

**ఆమనగల్లు, మే28, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలో జరగుతున్న టీడీపీ మహానాడులో కల్వకుర్తి నియోజకవర్గంకు చెందిన పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు. నియోజక వర్గం కోఆర్డినేటర్ అండేకర్ యాదిలాల్ నేతృత్వంలో పార్టీ సీనియర్ నాయకులు కండె సత్యం, అర్థం నర్సింహ్మా, ఎన్‌టీ పంచాక్షరీ, వజ్రలింగం, ఎన్‌టీ శ్రీనాథ్‌లు హాజరైనారు. మహానాడు ప్రాంగణం జన సంద్రంగా ఉందని, టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని కోఆర్డినేటర్ అండేకర్ యాదిలాల్ తెలిపారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ అందరికి దేవుడు

### ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**ధారుర్ మే28,ప్రభాతవార్త :** రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానం నేటి తరానికి ఆదర్శ ప్రాయమని వికారాబాద్ జిల్లా పార్టీ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.ఆదివారం ధారుర్ మండల కేంద్రం లోని ఏర్పాటు చేసిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ....బాల్యం నుండి వివక్షను ఎదుర్కొంటూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. కులమతాలకు అతీతంగా అంబేద్కర్ అందరికి దేవుడన్నారు.నేడు మనం ఇక్కడ ఉన్నమంటే ఆయన కృషి వల్లే అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజునాయక్, పిఏసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,సర్పంచ్ చంద్రమౌళి, ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు మోయ్స్,మాజీ చైర్మన్ హనుమంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్,అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నర్సింలు,రైతుబంధు అధ్యక్షుడు వెంకటయ్య,విద్యార్థి సంఘం అధ్యక్షుడు శశాంక్, టౌన్ యూత్ అధ్యక్షుడు మహేష్, ప్రజలు పాల్గొన్నారు.

### కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

కార్యకర్తలకు ఎల్లవేళలా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు.ధారూర్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కేతావత్ ఉమ్లి భాయ్ ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు మరణిం చగా, భారతీయ రాష్ట్ర సమితి పార్టీ ప్రమాద భీమా రెండులక్షలు చెక్కును ఎమ్మెల్యే స్వయంగా కార్యకర్త ఇంటికి వెళ్లి అందించారు.

## రేషన్‌డీలర్ల పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 28, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కీసర రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రస్తుతం ఖాళీగ ఉన్న రేషన్ డీలర్ల పోస్టులను భర్తీ చేయటానికి అర్హులైన వారి నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కీసర ఆర్డీఓ రవి పేర్కొన్నారు. ఈ నెల 29నుంచి జూన్ 5వ తేదీ సాయంత్రం 5గంటల వరకు ధరఖాస్తులను స్వీకరించటం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఖాళీగ ఉన్న రేషన్ డీలర్స్ పోస్టు భర్తీకి ఉత్తర్వులు జారీ చేశారు. మేడ్చల్ మండలం లోని అత్వెల్లి, ఎల్లంపేట్, రావల్‌కోల్, ఘన్‌పూర్, పూడురు–1, మునీరాబాద్, లింగాపూర్, శ్రీరంగవ రం, సుతారిగూడ, కీసర మండలంలోని కరీంగూడ, అంకిరెడ్డిపల్లి, నాగారం, దమ్మాయిగూడ, తిమ్మాయిపల్లి, దమ్మాయిగూడ, ఘట్‌కేసర్ మండలంలోని యంనంపేట్ గ్రామాల రేషన్ డీలర్స్‌ను నియమిం చటం జరుగుతుందని అర్హులైన వారు ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరా లను ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో, కీసర ఆర్డీఓ కార్యాలయంలో సంప్రదించవచ్చు.

## రచయితను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

**షాద్‌నగర్, మే 28, (ప్రభాతవార్త) :** వంగూరి వాచకం పుస్తకాన్ని రచించిన రచయిత గంగిరెడ్డిని ఆదివారం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో ఉన్న రచయిత ఇం టికి స్వయంగా వెళ్లి కవి గంగిరెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రచయిత మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికి తాను రచించిన పుస్తకాన్ని బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలను చైతన్యపరిచే ఇలాంటి పుస్తకాలు మరెన్నో రచించాలని గంగిరెడ్డికి సూచించారు. విశ్రాంత ఉపాధ్యా యు లైన కవి రచించిన వంగూరి వాచకం చాలా అద్భుతంగా ఉందన్నారు.



నూతనంగా ఏన్నికైన జాగృతి ఫ్రెండ్స్ అసోసియేషన్ కార్యవర్గం

## జాగృతి నూతన కార్యవర్గం

**కొండపాక, మే 28, ప్రభాతవార్త :** దుద్దెడ జాగృతి ఫ్రెండ్స్ అసోషియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఆ సంఘం భవనంలో నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షుడు నారోజు రవీంద్రచారి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడులు కాసాని బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షుడులు పబ్బోజు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా తుమ్మనపల్లి నాగరాజు, కోశాధికారిగా తుమ్మనపల్లి హరీష్, సహాయ కార్యదర్శిగా బుస్స శ్రీనివాస్, సలహా దారులుగా వడ్లకొండ శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా నర్ర దనంజయర్డె, చిలుగాని శ్రీనివాసులు ఏన్నికైనట్లు రవీంద్రచారి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. పేదలకు సహాయ సహకారాలు అందించడానికి పని చేస్తామన్నారు. కార్యక్రమంలో కాట రమేష్, నరహరి, పెద్దంకుల శ్రీనివాస్, పంజాల బాల్ రాజు, శ్రీకాంత్, తరుపతి, మల్లేశం, రాజయ్య, వీరేశలింగం పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**కొమురవెల్లి, మే 28, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కడెం రాజు తల్లి పోచమ్మ మరణించడంతో విషయం తెలుసుకున్న గొల్లపల్లి అంజనేయులు బాధిత కుటుంబీకులను పరామర్శి ంచి క్వింటాల్ బియ్యం అందజేశారు. కార్యక్రమంలో లింగంపల్లి నరేందర్, ఎర్రుల శ్రీనివాస్, లింగంపల్లి సురేష్, కడెం కరుణాకర్, గజ్జె అశోక్, పబ్బోజు రాజుచారి, దువ్వాల శ్రీనివాస్, హరికృష్ణ,పాశం నర్సింలు, రవి తదితరులు పాల్గొన్నారు.

## మోడీ తొమ్మిదేళ్ల పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### -జాతీయ ఒబిసి కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి

**ఆమనగల్లు, మే28, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేపట్టిన సుస్థిర పాలన, దేశాభివృద్ధిని ప్రజలలోకి తీసుకువెళ్ళాలని జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. కేంద్ర ప్రభుత్వ విజయాలను క్షేత్రస్థాయిలో గడపగడపకు చేరవేసి ప్రజలకు తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణరావు అధ్యక్షతన ఆమనగల్లు పట్టణంలోని భవాని గార్డెన్స్‌లో ఆదివారం భాజాపా మండల పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. బిజేపీ రాష్ట్ర సీనియ ర్ నేత, జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరి ప్రసాద్, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనులు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆచారి మాట్టాడుతూ పార్టీ బలోపేతం, వచ్చేఎన్నికలకు అవలంభించవలసిన వ్యూహాలు, భివిష్యత్తు కార్యాచరణపై శ్రేణులకు వివరించారు. మే30 నుండి జూన్ 30 వరకు జరిగే మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం గురించి వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడూ ప్రజలలోకి తీసుకువెళ్ళాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా బూత్ స్వశక్తి కరణ్ నిర్వహణపై సమీక్ష నిర్వహించి పలు సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయ కులు, మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, తల్లోజు వెంకటయ్య, గోరటి నర్సింహ్మా, చెక్కాల లక్ష్మణ్, శ్రీకాంత్‌సింగ్, దుడ్డు కృష్ణయాదవ్,చెన్నకేశవులు, తల్లోజు విజయ్ కృష్ణ, మేడిశెట్టి శ్రీధర్, వరికుప్పల శ్రీనివాస్, గోరటి యాదగిరి, పద్మప్రశాంత్, పారేశ్, యాదయ్య, సక్రు, పత్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్,బిజెపి నేతలు

**ధారుర్ మే28,ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ జనరంజక పాలన చూసి బిఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.మండలంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో మండల కాంగ్రెస్,బిజెపి పార్టీ సీనియర్ నాయకులను గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు.కెసిఆర్ అభివృద్ధి పితామహుడని ,తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో అగ్రగామిగా నిలిపిన దార్శనిక పాలకుడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్,మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్,రైతుబంధు అధ్యక్షుడు వెంకటయ్య,మండల ప్రధాన కార్యదర్శులు రాజు గుప్తా, అంజయ్య, మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,సర్పంచ్ చంద్రమౌళి, శశాంక్, టౌన్ యూత్ అధ్యక్షుడు మహేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు ఘన నివాళి

**నారాయణఖేడ్, మే 28 ప్రభాతవార్త:** పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్..టి.రామారావు శత జయంతి వేడుకలను అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీఎస్.వి. ఏజేన్సీ షాపులో ఎన్టీ రామారావు జయంతిని ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. అభిమానులు అర్థం విశ్వనాథం, డాక్టరు బాలాగౌడ్ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిశాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీరామరావు చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, మే 28, ప్రభాతవార్త:** తెలుగు జాతి ఘన కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు, మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటులు స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతిని పురస్కరించుకుని అభిమానులు ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని ఎంఆర్ఎఫ్ కర్మాగార కార్మిక సంఘం అధ్యక్షులు యంజి రాములుయాదవ్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం అధ్య క్షులు హెగ్గెల్లి రాములు యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ తంజీం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నామ రవికిరణ్, కార్మిక సంఘం నాయకులు కృష్ణ, మహమ్మద్ ఖలీద్, ఇస్మాయిల్, మాజీ సర్పంచ్ జగదీశ్, యాదవ సంఘం నాయకులు రాజు, రమేష్ యాదవ్, టేకుమల్లు గణేష్, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



జహీరాబాద్‌లో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్న రాములుయాదవ్ తదితరులు



ఖేడ్‌లో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న అభిమానులు



వేసవి క్రీడా శిబిరం

## వేసవి క్రీడా శిబిరం ప్రారంభం

**చిన్నశంకరంపేట, మే 28, ప్రభాతవార్త:** జిల్లా క్రీడా విభాగం ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధి వాలిబాల్ ఆటను శిక్షణ ఉపాధ్యాయుడు ప్రశాంత్ ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా 15 వేసవి క్రీడా శిభిరాలను ఏర్పాటు చేశామని, గ్రామానికి చెందిన 30 మంది యువకులకు వాలిబాల్ ఆటలో శిక్షణను అందించినట్లు ఆయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడికి మాతృవియోగం

### -నేడు దిగ్వాల్‌లో అంత్యక్రియలు

**జహీరాబాద్(కోహీర్), మే 28, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి రామలింగారెడ్డికి ఆదివారం మాతృవియోగం అయింది. రామలింగారెడ్డి మాతృమూర్తి పద్మమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో అవస్థలు పడుతుండగా మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఆస్పత్రిలో చికిత్స అందుకుంటూ ఆదివారం మధ్యాహ్నం కానరాని లోకాలకు చేరిపోయినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. సోమవారం ఉదయం 11 గంటలకు దిగ్వాల్ గ్రామంలో అంతక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వివరించారు.

## విందుల్లో పాల్గొన్న నరోత్తం

**ఝరాసంగం, మే 28, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో జరిగిన శుభకార్యాలు, విందుల్లో టిపిసిసి నేత వై నరోత్తం పాల్గొన్నారు. ఆదివారం మండలంలోని తుమ్మన్‌పల్లి గ్రామంలో నవాజ్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రం ఏర్పాటు చేసిన విందులో నరోత్తం పాల్గొన్నారు. మండలంలోని మాచ్నూర్ గ్రామంలో స్వామిదాస్ కుమార్తె నూతన గృహప్రవేశ కార్యక్రమంలో నరోత్తం పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు ముల్తానీ, ఎంపిటిసి సభ్యులు మారుతిరావు పాటిల్, మండల కో–ఆప్షన్ సభ్యులు మైనోద్దిన్, మాజీ సర్పంచ్, నాయకులు శంకర్, పెంటయ్య, మహ్మద్ యూసుఫ్, సుధాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జగన్నాథ్ పాటిల్, చెంగల్ జైపాల్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**చిన్నకోడూరు, మే 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అనంతసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007–08లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అదివారం అత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని ఒకరిబాగోగులు ఒకరిని అడిగి తెలుసుకున్నారు. అనాటి ఉపాధ్యాయులను సన్మానించి వారితో ఉన్న అనుబంధాలను గుర్తు చేసుకొని గౌరవించారు. కార్యక్రమంలో అనాటి గురువులు తిరుపతి, ఎల్లయ్య, తిరుపతి, రాజశేఖర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, దామోదర్, దేవికిషన్, తస్వీర్, పూర్వ విద్యార్థులు నరోత్తంరెడ్డి, వెంకటేష్, తిరుమలేశం, జ్యోతి, స్వప్న, కవిత, జ్యోతి, మధు, కిషన్, రాకేష్, సరస్వతి, లింగం తదితరులు పాల్గొన్నారు.

## జలహనుమాన్ ఆలయంలో ఎస్ఎస్ స్టీల్ రేలింగ్ ఏర్పాటు

**నర్సాపూర్, మే 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో మంతూర్ గ్రామానికి చెందిన అబ్బుగారి బాల్‌చందర్ ఎస్ఎస్ స్టీల్ రేలింగ్‌ను ఏర్పాటు చేయించారు. భక్తులు ఆలయంలోకి నేరుగా రాకుండా ఈ స్టీల్ రేలింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. రేలింగ్‌ను ఏర్పాటు చేసిన దాత అబ్బుగారి బాల్‌చందర్‌ను ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, హనుమాన్ దీక్షా గురుస్వామి యాదాగౌడ్ తదితరులు అభినందించారు.

## పేద కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుని చేయూత

**కొమురవెల్లి, మే 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గురువన్నపేట గ్రామానికి చెందిన పేద దళితురాలైన మకిలి రేణుక భర్త బిక్షపతి చిన్న వయసులో ఇటీవల మృతి చెందాడు.. స్థానిక బిఆర్ఎస్ నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు నాగపూరి కిరణ్‌కుమార్ అదివారం బాధిత కుటుంబీకులను పరామర్శించి రూ.10 వేల అర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిటిసి బచ్చల సాయిమల్లు, ఉప సర్పంచ్ నరసయ్య, బచ్చల పర్శరాములు, మకిలి కనకయ్య, మాజీ సర్పంచ్ రాజనర్సు, బాబు, రమేష్, శ్రీకాంత్, మహేష్, చంద్రకుమార్, వేణు, రాజు, ఉదయ్‌కుమార్, అజయ్, హేమంత్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**బెజ్జంకి, మే 28, ప్రభాతవార్త :** 25 యేండ్ల తర్వాత బాల్యమిత్రులు ఒక చోట కలుసుకోవడం చెప్పుకోలేని గొప్ప మదుర అనుభవమని ప్రధానోపాధ్యాయులు అనంతస్వామి అన్నారు. అదివారం మండలంలోని తోటపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి 1998–99 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు అత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని అత్మీయంగా పలుకరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అనంతస్వామి, ఉపాధ్యాయులు కనకయ్యలు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాని్న పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందని విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థి వివిధ వృత్తుల్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ అనంద జీవితాన్ని గడుపుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. విద్యార్థులు గురువులను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ బోయినిపల్లి నర్సింగరావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి భరోసా కల్పించిన జెడ్పీటీసీ

**శివ్వంపేట, మే 28 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన మన్నె లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రముఖ సంఘ సేవకులు, శివ్వంపేట మండల జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త బాధిత కుటుంబానికి ఆదివారం 5 వేల రూపాయల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా నెలకు సరపడా నిత్యావసర సరుకులు కూడా అందజేశారు. పబ్బా మహేష్‌గుప్త మాట్లాడుతూ ప్రతి ఒక్క బాధిత కుటుంబానికి తనకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బొగ్గుల యాదగిరి, విజయ్, ఆలం నర్సింలు, చాకలి రాములు, రాజలింగం, అంజయ్య, భూమయ్య తదితరులు ఉన్నారు.